2

# సోమవారము

## మత్తయి 21:12-17; మార్కు 11:12-19; లూకా 19:45-48; యోహాను 12:20-50

*"యేసు దేవాలయములో ప్రవేశించి క్రయవిక్రయములు చేయువారినందరిని వెళ్ళగొట్టి, ... గ్రుడ్డివారును కుంటివారును దేవాలయములో ఆయనయొద్దకు రాగా ఆయన వారిని స్వస్థపరచెను" (మత్తయి 21:12-14).*

యేసు యిప్పుడు యెరుషలేముకు వచ్చియున్నాడు. మాస పత్రిక మొదటి పేజీలో చిత్రించబడే "ఈ సంవత్సరపు మనిషి"గా లేదు లేక ప్రపంచ నోబుల్ బహుమతి పొందుట కాదు గాని ఆయన మన రక్షకుడయ్యాడు! ఆయన గాడిద మీద వెళ్ళాడు (శాంతికి చిహ్నం); ఆయన గుర్రం (యుద్ధమునకు చిహ్నం) మీద ఎక్కి వెళ్ళలేదు. సొలోమోను రాజు మొదలుకొని, ఏ రాజు పట్టణములోనికి గాడిద మీద రాలేదు (1 రాజులు 1:38 చూడు).

సమస్య, ఎల్లప్పుడు, అధికారమును గూర్చినది. ఈ సోమవారం, యేసు తన అధికారమును కనబరుచుతున్నాడు.

### యేసు అంజూరపు చెట్టును శపించాడు

యేసు ఆకలిగొనియున్నాడు. ఆయన ఆకులున్న అంజూరపు చెట్టును చూశాడు. అది ఫలము కలిగిలేనందున ఆయన నిరుత్సాహపడ్డాడు. ఆ చెట్టు ఎన్నటికిని కాపు కాయకుండునట్టు ఆయన శపించెను (మత్తయి 21:18-22; మార్కు 11:12-14, 20-26 చూడు). మన మనస్సులో ఊహించుకున్న యేసు ఈయన కాదు. యేసు తన పరిచర్యలో చేసిన రెండు విరుద్ధమైన క్రియలలో ఇది ఒకటి (మత్తయి 8:28-34 చూడు). ఇది ప్రకృతికి హాని చేసెనేగాని, మనుష్యులకు కాదు. అపొస్తలులు నేర్చుకొనుటకు నిదర్శనరూపకమైన పాఠమును ఆయన ఇచ్చుచున్నాడు. అతిశయం మరియు వేషధారణయను పాపం. అంజూరపు చెట్టు ఫలములు ఫలించాలనుకున్నది కాని ఫలించలేదు. యూదుల అధికారులు మేము దేవుని ప్రజలమని చెప్పుకున్నారు. కాని వారు కాదు. దేవునిచేత పిలువబడుటకు యూదులు విధేయత కల్గినవారుగా యుండవలసియుండెను. కాని దానికి బదులుగా, వారు ఉన్నతమైన వారని మరియు చాలా బలమైన వారని అనుకున్నారు.

హఠాత్తుగా అంజూరపు చెట్టు ఎండి పోవుట చూచి పేతురు ఆశ్చర్యపడ్డాడు.

ఎందుకు? యేసు నీటి మీద నడవడం, రోగులను స్వస్థపరచడం మరియు చనిపోయిన వారిని లేపడం వంటివి అపొస్తలులు చూసియున్నారు. అయినప్పటికీ, ఇప్పుడు యేసు ఆజ్ఞవలన అంజూరపు చెట్టు ఎండిపోవుట చూసి ఆశ్చర్యపడ్డారు!

## యేసు దేవాలయమును శుద్ధిచేయుట

తరువాత, యేసు దేవాలయమునకు వెళ్ళెను. పరిచయం చేసుకోకుండానే ఆయన బోధించడం ప్రారంభించాడు. దీనికి తోడుగా గ్రుడ్డివారిని, కుంటివారిని స్వస్థపరిచాడు (మత్తయి 21:12-16; మార్కు 11:15-18; లూకా 19:45-48 చూడు). ప్రధాన యాజకులు మరియు సద్దూకయ్యులు ఆయన చేసిన అద్భుతమైన కార్యములను చూశారు (మత్తయి 21:15) మరియు వారు ఖచ్చితముగా ఆయన దేవత్వాన్ని ఎరిగారు.

దేవాలయపు ఆవరణము పూజింపతగినది. కానీ అది దుర్వినియోగం చేయబడింది. ప్రజలు దానిని యెరూషలేము ద్వారా అడ్డదారిగా వాడుతున్నారు; వారు దానిని అత్యాశకు ధనమును సంపాదించుటకు వాడుచున్నారు.

యూదులు హెబ్రీ షెకెలును దేవాలయపు పన్నుగా చెల్లించాలి. యెరూషలేముకు వచ్చువారు వారి రోమా దేనారు లేదా గ్రీకు డ్రచ్‌మాస్‌లను దేవాలయపు షెకెల్స్‌గా మార్చుకోవాలి. పన్ను చెల్లించుటకు డబ్బు మార్పిడి చేసేవారు. ఆరాధికుల డబ్బును మార్చుటకు అత్యధికమైన డబ్బును వసూలు చేసేవారు.

యేసు దేవాలయమును శుద్ధిచేయునప్పుడు, ఆయన మనుష్యుల మీద దాడి చేయలేదు. కాని బయటకు వెళ్ళగొట్టాడు. ఆయన వస్తు సామగ్రిని తిరిగి సిద్ధపరిచాడు. " 'నా మందిరము ప్రార్థన మందిరము' అనబడును; కాని మీరు దానిని దొంగల గుహగా చేయుచున్నారు" అని అన్నాడు (మత్తయి 21:13; యిర్మీయా 7:11 చూడు). ఆయన పిరికివాడు కాదు లేదా "స్త్రీ" లక్షణాలు కలవాడు కాదు. ఆయన ఒక "మనుష్యులలో మనుష్యుడు." ఆయన శారీరకంగా బలమైనవాడు మాత్రమేకాక, లేఖనాలను (దృఢంగా) సమర్థవంతంగా ఉపయోగించాడు. ఆయన భాష ఖచ్చితమైనది మరియు నిజమైనది.

## యేసు ప్రసంగంను కొనసాగించాడు

వీటన్నిటి మధ్య, యేసును చూచుటకు గ్రీకుల రాయబారులు వచ్చారు (యోహాను 12:20-50).[1] యూదులు ఆయనను చంపుటకు వెదుకుచుండగా, ఆ గ్రీకులు ఆయన దగ్గర వినుటకు వెదుకుచున్నారు! ఫిలిప్పు ఎల్లప్పుడు ఎవరో ఒకరిని యేసువద్దకు తీసుకొస్తున్నాడు, అంద్రెయతో కలసి, మరియు వారు యేసును చేరుకున్నారు. "ఆయన సమయం" వచ్చియున్నదని యేసు ఎరిగియున్నాడు. అయినా లోతైన సత్యాలను ఆయన బోధిస్తున్నాడు. విత్తనము బ్రతుకుటకు అది చనిపోవాలని బోధించాడు, మరియు ఎవరైతే వారి ప్రాణమును ప్రేమిస్తారో వారు దానిని పోగొట్టుకొంటారని బోధించాడు

(యోహాను 12:21-26).

అక్కడ కూడివచ్చిన ఇతరుల సమక్షంలో వారి యెదుట “తండ్రీ నీ నామము మహిమపరచుము” అని చెప్పాడు. ఆయన జీవితంలో మూడవ సారీ, పరలోకంనుండి ఒక స్వరము మాటలాడింది (యోహాను 12:28). కొందరికి ఉరుము వలె వినబడింది, కాని యేసునకు అది విజయము కొరకైన వాగ్దానము. ఆయన మరణంతో సాతాను వెళ్ళగొట్టబడాలి. “మరియు నేను భూమి మీదనుండి పైకెత్తబడినయెడల, అందరిని నాయొద్దకు ఆకర్షించుకొందునని” ఆ సమయమున యేసు ప్రకటించాడు (యోహాను 12:32).

మహిమకరమైన ఆయన బోధకు తోడుగా బలమైన సూచక క్రియ తోడైయింది; మతాధికారులు నమ్ముటకు తిరస్కరించారు. యోహాను ఇలా ముగించాడు, “... వారు దేవుని మెప్పుకంటె మనుష్యుల మెప్పును ఎక్కువగా అపేక్షించిరి” (యోహాను 12:42, 43).

*సిలువే ...*
*తప్ప మరొక మార్గం లేదు!*

---

సూచన

[1]ఈ ప్రసంగం సోమవారం లేక మంగళవారం ఇవ్వబడినదా అనే విషయంపై వ్యాఖ్యాతలు అంగీకరించుటలేదు. ఆదివారమున జరిగిన ఆయన గంభీర ప్రవేశము మరియు శుక్రవారం చివరి రాత్రి భోజనమునకు మధ్యలో జరిగిన ఈ సంఘటనను యోహాను సువార్తలో మాత్రమే కనుగొనగలము.